# Mangalam Govindunaku

# మంగళము గోవిందునకు

మంగళము గోవిందునకు జయ మంగళము గరుడ

ధ్వజునకు

మంగళము జయ మంగళము ధర్మ స్వరూపునకు

| జయ జయ మంగళము ||

ఆదికిను ఆద్యైన దేవునకచ్యుతునకంభోజ నాభున-

కాదికూర్మంబైన జగదాధార మూర్తికిని

వేద రక్షకునకును సంతత వేదమార్గ విహారునకు

బలి-

భేదినికి సామాదిగాన ప్రియ విహారునకు || జయ

జయ మంగళము ||

హరికి పరమేశ్వరునకు శ్రీధరునకు

కాలాంతకునకును



TeluguRush.com

పరమ పురుషోత్తమునకు బహుబంధ

దూరునకును

సురముని స్తోత్రునకు దేవాసురగణ శ్రేష్టునకు

కరుణా

కరుణకును కాత్యాయినీ నుత కలిత నామునకు

|| జయ జయ మంగళము ||

పంకజాసన వరదునకు భవ పంక విచ్ఛేదునకు

భవునకు

శంకరునకవ్యక్తునకు నాశ్చర్యరూపునకు

వేంకటాచల వల్లభునకును విశ్వమూర్తికి

నీశ్వరునకును

పంకజా కుచకుంభ కుంకుమపంక లోలునకు ||

జయ జయ మంగళము ||



TeluguRush.com